# డెంగు జ్వరాల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలి




**దెందులూరు జూలై 8 నవభూమి:** డెంగు జ్వరాల పట్ల ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా దోమల వ్యాప్తి అరికట్టుకోవచ్చని పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ సూచించారు స్థానిక పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం "ఆశా దే"కార్యక్రమం లో " జాతీయ డెంగ్యూ మాసోత్సవ " కార్యక్రమం లో భాగంగా ఆరోగ్య కార్యకర్తల ఆశా కార్యకర్తల ప్రజలకు డెంగ్యూ జ్వరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు మాట్లాడుతూ డెంగ్యూ దోమ ఆడ ఈడిస్ దోమ మన గృహాలు గృహ బయట ఉండే మంచినీటి నిలువ ప్రాంతాలైన తొట్టెలు మూతలు లేని బావులు, డ్రమ్ములు రుబ్బిరోళ్లు, పోలకుండీలు ఫ్లవర్ వాసులు అలాగే వర్షాకాలంలో వర్షం నీరు ఎక్కడఐతే అక్కడ నిల్వ ఉంటుంది కాబట్టి వర్షం నిల్వ ప్రాంతాల్లో డెంగ్యూ దోమ ఆవాసాలు ఏర్పరచుకుంటాయి కాబట్టి ప్రజలు వారానికి ఒకసారి నీటినిల్వ ప్రాంతాలైనటువంటి తొట్టెలు కడుక్కుని మూతలు పెట్టుకోవాలని వర్షపు నీటి నిలువ ప్రాంతాల్లో వాడేసిన ఇంజన్ ఆయిల్ లేక మట్టితో పూడ్చుకోవాలని, ఫ్రిజ్ వెనక బాక్సుల్లో స్పాంజ్ గాని క్లాత్ గాని ఉంచి వారానికోసారి, రెండు సార్లు పిండుకోవాలని డెంగ్యూ దోమ పగటిపూట కుడుతుంది కాబట్టి ఇల్లు ఊడ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు చెక్, క్లీన్, కవర్ మొదలుగు నినాదాలు తో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డా. ప్రత్యూష, మంగమ్మ హెల్త్ సూపెర్వైసర్స్ రమేష్,యామిని,సుజాత, హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాస్, వేణు ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## కొవ్వలిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం





**దెందులూరు జూలై 8 నవభూమి:** దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణ ప్రాంతంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రవి కిరణ్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది సోమవారం నిర్వహించారు. ప్రముఖ ప్రసిద్ధి చెందిన రెటీనా స్పెషలిస్ట్ డాక్టర్ రవికిరణ్ , ఫ్యాకో సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ హేమంత వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. కొవ్వలి గ్రామంలో ఉన్నటువంటి చిన్నారులు పెద్దలు మహిళలు వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలబాలికలు ఈ వైద్య శిబిరంలో చికిత్సలు పొందారు. కంటి సంబంధిత వ్యాధి పరీక్షలు శుక్లాల పరీక్షలు కంటిచూపు వ్యత్యాస చికిత్సలు తదితర అంశాలపై కళ్లను చూసి పరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహించారు అత్యాధునికమైనటువంటి టెక్నాలజీతో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని డాక్టర్ రవి కిరణ్ తెలిపారు కొవ్వలి, దోసపాడు, ఉండ్రాజవరం ప్రాంతాల నుంచి అనేకమంది ప్రజలు వైద్య శిబిరంలో కంటి సంబంధిత వ్యాధులకు చికిత్సలు చేయించుకున్నారు. ముమ్మిడి మోహన్ రావు అండ్ బ్రదర్స్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ముమ్మిడి చింతయ్య యాదవ్ వారి ఆధ్వర్యంలో ఈ యొక్క వైద్య శిబిరం నిర్వహించారు. బాధితులకు వారి అర్ధ సహాయంతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ యొక్క శిబిరంలో కొవ్వలి గ్రామస్తులు పరిసర ప్రాంత ప్రజలకు పాల్గొన్నారు

## సౌర విద్యుత్ వినియోగం, మిగులు,ఆదాయానికి మార్గం : ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం** యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . ఈ సందర్భంగా సౌర విద్యుత్తు ద్వారా కలిగే సబ్సిడీ సదుపాయాలు, రుణాలు, రాయతీలు మరియు మిగులు విద్యుత్ అమ్మడం ద్వారా వచ్చే రాబడి గురించి ఎరిక్షన్ బాబు వివరించారు. విద్యుత్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలు సౌర విద్యుత్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఈ , ఎడి , 5 మండలాల ఎలక్ట్రికల్ ఎ ఈ లు, విద్యుత్ శాఖ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్

**ఎమ్మిగనూరు,జూలై 08 (నవభూమి):** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవ దేశాయ్ అన్నారు.నందవరం మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి, ఆదేశాల మేరకు టీడీపీ మండల నాయకులు మాధవరావు దేశాయ్ ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఇంటింటికి తిరిగి ఏడాదిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ సూపర్ సిక్స్ పథకాలు, తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీ, పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రగతిపురం కాలనీలో మందా కృష్ణ మాదిగ

# చిత్రపటానికి పాలాభిషేకం

◆ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ అందరి మేలు కోరే నాయకుడు

**దెందులూరు జులై 8 నవభూమి** ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు లక్ష్యాలు నెరవేర్చగలిగే నాయకుడిగా పేదవర్గాల అభివృద్ధి సంక్షేమానికి పేదలకు వైద్య సేవలు అందేలా దేశవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ లాంటి మంచి పథకానికి రూపకల్పన చేసిన పద్మశ్రీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేటి యువతరానికి ఆదర్శ నాయకుడని మాదిగ పోరాట రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తనగల శేఖర్ మాదిగ అన్నారు. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం అయ్యప్పరాజు గూడెం శివారు ప్రగతిపురం కాలనీలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీ కేక్ ను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు ప్రగతిపురం గ్రామ మాదిగ సోదరులు, మాదిగ యూత్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీకే కట్ చేసి మందా కృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు దాసరి రవీంద్ర మాదిగ,సిలారపు ఏసుబాబు ,తమ్ముంద్రు ఆరోను ,దాసరి భాష ,దాసరి పేతురు, మాదిగ మల్లవెల్లి ఆదర్శ మాదిగ ,దాసరి వాసు మాదిగ ,చదిమెల్ల శివ ,వాసం శివకృష్ణ మాదిగ ,కంచి పాము యెహోషువ ,కంచి పాము ప్రవీణ్ ,చొదిమేళ్ల విజయ్ మాదిగ ,దుక్కుపాటి అదుర్స్ మాదిగ ,దుక్కుబాటి సురేష్ ప్రభాకర్ తేజ ,మల్లవెల్లి రమేష్ ,దాసరి కన్నయ్య, దాసరి రాంబాబు, చలారపు చందు, తనగాల సురేష్,దాసరి రాయప్ప,దాసరి జయరాజు ,తొమంద్రు యేబేజు,కుంపటి రాంబాబు,చొదిమేళ్ల శ్రీను,కంచిపాము రాంబాబు అనంతరం భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో తదితర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులను ప్రగతిపురం మాదిగ గ్రామ పెద్దలు యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు






# చెత్త రహిత గ్రామంగా చేద్దాం:ఎంపీడీవో

**ఎమ్మిగనూరు, జులై 08 (నవభూమి):** ముగతి గ్రామ పంచాయతీని చెత్తరహితంగా తీర్చిదిద్దుదామని నందవరం ఎంపీడీవో వై.పుల్లయ్య,ఈఓపిఆర్డి సందీప్ పిలుపునిచ్చారు. నందవరం మండల పరిధిలో ముగతి గ్రామ పరిధిలోని మంగళవారం ఉదయం వీధి వీధిన తిరుగుతూ, మీ ఇళ్లలోనూ చెత్తను పచ్చరంగు డబ్బా,తడిచెత్త, నీలిరంగు డబ్బాలో పొడిచెత్త తడిచెత్త, సేకరించి మన గ్రామంలో ఉన్న గ్రీన్ అంబాసిడర్ కు అందించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, మాట్లాడుతూ వీధి వీధికి గ్రీన్ అంబాసిడర్ ఇంటింట చెత్త సేకరింపుకు వస్తున్నా రా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మన గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే చెత్త నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. మీ ఇళ్లలోనూ చెత్తను వేరుచేసి తడి చెత్తను పచ్చరంగు డబ్బా, పొడి చెత్తను నీలిరంగు డబ్బా లో వేసి మీ ఇంటి వద్దకు వచ్చే మన గ్రామపంచాయతీ గ్రీన్ అంబాసిడర్ కు అందించి మన గ్రామంలో ఉన్న కొండ దగ్గర చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద జరిగే వర్మీ కంపోస్టు తయారీకి సహకరించి భాగస్వామ్యం కావాలని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న చిన్న చిన్న వ్యాపారస్తులు దుకాణం ముందర రెండు డబ్బాలు పెట్టుకుని దాంట్లోనే ప్లాస్టిక్ కవర్లు వివిధ రకమైన చెత్తను డబ్బాలో పెట్టుకోవాలని దుకాణాస్తులకు సూచించారు. మురుగు కాలువలో ప్లాస్టిక్ కవర్లు వాటర్ బాటిల్ చెత్త వేయరాదు, కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి నీరు నిలిచిపోతుంది దీంతో మన గ్రామంలో ఉన్న ప్రజలకు అంటువ్యాధి వ్యాపిస్తాయని స్థానికులకు వివరించారు. మురుగు కాలువలో పిల్లలను మరుగుదొడ్డి కూర్చోబెట్టకూడదు మరుగుదొడ్లు లేని వారికి మరుగుదొడ్లు కట్టించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో ఉన్న మినరల్ వాటర్ ట్యాంకును పరిశీలించారు.అలాగే టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో నీటి కొరత ఉంది, సురక్షితమైన తాగునీటి ఏర్పట్టు చాలా ముఖ్యము. గ్రామంలో మురుగు కాలువలు తడి చెత్త పొడి చెత్త వీధి వీధిన త్రాగునీరు అన్ని విధాలుగా సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సందీప్,పంచాయతీ సెక్రెటరీ రవి,టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మగతి ఈరన్న గౌడ్, మాజీ గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, టిడిపి గ్రామ అధ్యక్షులు నరసింహులు,గొర్రెల సంఘం ప్రెసిడెంట్ కొండారెడ్డి, మాజీ సర్పంచ్ కొండారెడ్డి,దస్తగిరి, కడబూరి, సురేష్, ప్రసాదు, శివ, అధికారులు,పంచాయితీ గ్రామ అంబాసిడర్, స్వామిదాసు, నాగరాజు, ఆనంద్,మత్తయ్య బజారి, ఇమ్మానియేల్, పాల్గొన్నారు.







# అప్పన్న వీడులో వైయస్సార్ 67వ జయంతి వేడుకలు

**దెందులూరు జులై 8 నవభూమి** పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొఠారు, మండల అధ్యక్షుడు అప్పన్న ప్రసాద్ రాజన్న రాజ్యం మళ్లీ తీసుకొచ్చేందుకు ప్రజలందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు.దెందులూరు నియోజవర్గంలోని పెదపాడు మండలంలో ని అప్పనవీడులో పెదపాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అప్పన్న ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష పార్టీ నేతల పైన కక్షపూరిత రాజకీయ దాడులకు పాల్పడుతూ రాష్ట్రాన్ని బీహార్ మాదిరిగా మార్చేస్తున్నారని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు. అబ్బయ్య చౌదరి మండిపడ్డారు. స్థానిక అశోక్ నగర్ దెందులూరు వైసిపి కార్యాలయంలో వైసిపి నాయకులు కార్యకర్తలు మధ్య దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగు రాష్ట్రాల ప్రజల గుండె చప్పుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు.జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ రాజశేఖరెడ్డి పేరు వినగానే ఫీజురేయంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్,108 ,ఆరోగ్యశ్రీ వంటి పథకాలు గుర్తొస్తాయన్నారు,గత ఐదేళ్ల పాలనలో వైసిపి విలువలతో కూడిన విశ్వసనీయత రాజకీయాలు ఉండేవని కానీ ఈ రోజు కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష వైసిపి మాజీ ఎమ్ఎల్ఏ ల ఇళ్లపై దాడులు చేస్తుందని అన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకుల పై కక్షపూరిత రాజకీయ దాడులకు పాల్పడుతుందని అన్నారు. రాజకీయాలు ఎప్పుడూ ఒకేలాగా ఉండవని కూటమి నాయకులు ఈరోజు తప్పుడు రాజకీయాన్ని ప్రతిపక్ష నాయకులకు నేర్పుతున్నారని ఆగ్రహం చెందారు. వైసిపి పార్టీ తరపున పోటీ చేసిన ప్రతిపక్ష నాయకుల ఇళ్ల పై దాడులు చేసి ధ్వంసం చేస్తారా అంటూ అబ్బయ్య చౌదరి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మీడియా సమావేశం ద్వారా ప్రశ్నించారు. దెందులూరు తన ఇంటి పైన, నెల్లూరులో ప్రసన్న కుమార్ ఇంటి పైన దాడులకు తెగబడటం న్యాయమా కూటమి ప్రభుత్వం లో ఇదే విధానాన్ని కొనసాగిస్తారా అంటూ అబ్బయ్య చౌదరి కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈకార్యక్రమంలో వైసీపీ నేతలు, అప్పని వీడు సర్పంచ్ చినాల ఝాన్సీ, ఎంపీటీసీ రామసేత , వైస్ ఎంపీపీ అప్పన్న పద్మావతి, వైసిపి నాయకులు షేక్ మేరా, రెడ్మి రాబాబు ఆగిరెడ్డి బుజ్జి పోతురాజు, చిన్నాల నాగభూషణం,కార్యకర్తలు పాల్గొన్నారు. అప్పనవిడులో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పెదపాడు మండల వైసీపీ అధ్యక్షుడు అప్పన్న ప్రసాద్ తో కలిసి దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.





## అస్వస్థతకు గురైన పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అధైర్యపడవద్దు.. అన్ని విధాలుగా అండగా ఉంటా..**





**అనంతపురం జూలై08 నవభూమి:** ఓడి చెరువు మండలం ఆకుతోటపల్లికి చెందిన ఓ పండుగ కార్యక్రమంలో ఆహారం తిని ఫుడ్ పాయిజన్ కావడంతో అస్వస్థకు గురైన పలు కుటుంబాలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించారు. ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన 15 మంది ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురై ఓడి చెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్య చికిత్సలు పొందుతున్న మన కుటుంబాలను ఈరోజు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడున్న వైద్య అధికారి భాను ప్రకాష్ కు సూచించారు. అస్వస్థతకు గురైన వారిని స్వయంగా పలకరించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే వారి భుజం తట్టారు. ఈ అవసరం వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని స్థానిక వైద్యాధికారికి ఎమ్మెల్యే సూచించారు. వారికి మెరుగైన వైద్యం అందించి వారు కోరుకున్న తర్వాతే ఇంటికి పంపించాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. అస్వస్థకు గురై ఆందోళన చెందుతున్న వారిని ఎమ్మెల్యే పలకరించి భయ పడవద్దని మీకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం శిథిలావస్థకు చేరుకున్న ఆసుపత్రి భవనాలను ఎమ్మెల్యే పరిశీలించారు. తక్షణం నూతన భవన నిర్మాణానికి సంబంధించి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నూతన భవనం మంజూరు తో పాటు ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.

## రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

**మామిడి మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**






**అనంతపురం జూలై 08 నవభూమి** రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తేమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ మండలం మూలప్ప గారి పల్లి కి చెందిన మహిళా రైతు సరస్వతికి మామిడి మొక్కలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంపిణీ చేసిన మామిడి మొక్కలను మహిళా రైతు సరస్వతి కి చెందిన 2.50 ఎకరాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతుల సంక్షేమం గురించి ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు డ్రిప్పు స్ప్రింకర్లు వ్యవసాయ పరికరాలను రాయితీతో అందజేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్ ,టీడీపీ సీనియర్ నాయకులు కేశవ రెడ్డి, సలాం , ఎల్ఐసి నరసింహులు, బుట్టి నాగభూషణం, రామచంద్ర, రాయుడు ,భాగ్య ,సుబ్బరాయుడు , విష్ణు, ఎపిడీఓ ఆజాద్ , ఏపిఓ రఘునాథ్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు స్వాగతం పలికిన మేదినరావుపాలెం గ్రామ సర్పంచ్ దంపతులు



**దెందులూరు జులై 8 నవభూమి** దెందులూరు నియోజకవర్గం ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు అన్ని గ్రామాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పార్టీలు కులాలు మతాలతో తనకు సంబంధం లేదని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మేధినరావుపాలెం గ్రామం వచ్చిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు మర్యాదపూర్వకంగా మేదినరావు పాలెం గ్రామ సర్పంచ్ మానుబోలు వెంకట కనకదుర్గ రాజు దంపతులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు బొకేను అందజేసి స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగా తాము గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని మా సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామని ఎమ్మెల్యేకు సర్పంచ్ దంపతులు తెలిపారు



# గాలాయగూడెంలో తొలి అడుగు కార్యక్రమం సూపర్ సక్సెస్

**దెందులూరు జూలై 8 నవభూమి** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమపై దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుపరిపాలపై తొలి అడుగు కార్యక్రమం గాలాయగూడెంలో సూపర్ సక్సెస్ అయింది. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, జనసేన ముఖ్య నాయకులు గాలాయిగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, గాలాయగూడెం తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ ఏనుగు రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెన్నమనేని రాజా ,తెలుగుదేశం పార్టీ నాయకులు పూజారి రాజశేఖర్, పూజారి రాగూర్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన భాజపా నాయకులు కార్యకర్తలతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమం సూపర్ సక్సెస్ అయింది పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చింతమనేని స్వాగతం పలికారు సంవత్సర కాలంగా పార్టీ చేసిన సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు , మోతుకూరి నాని బాబు, గారపాటి కొండయ్య చౌదరి, బొద్దేటి మోహన్ బాబు , యలమర్తి శ్రీనివాసరావు,లతో పాటు కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఘనంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సూచనల మేరకు ఆరు మండలాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి వేడుకలు**





**అనంతపురం జూలై 08 నవభూమి** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా దివంగత మహానేత డాఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండల కేంద్రంలో యువజన విభాగము ఆధ్వర్యంలో దివంగత మహానేత డాఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు గ్రామాల్లో వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ కేకులు కట్ చేసి ప్రజలందరికీ అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతు రుణమాఫీ తదితర ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఐ డి సి సి చైర్మన్ వైసిపి నేత బుక్కచెర్ల నల్లప రెడ్డి, వైసీపీ నేతలు జడ్పీటీసీ చంద్ర, గోవిందరెడ్డి, బండి పవన్, తోపుదుర్తి హరి, చెన్నై కొత్తపల్లి వైసీపీ నాయకులు డోలా రామచంద్రారెడ్డి, న్యామద్దుల రామకృష్ణారెడ్డి, పల్లెన్నగారపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ టి డి సీన సూర్య ప్రకాష్ రెడ్డి, చంద మూరు ఆదిమండల కన్వీనర్లు,జెడ్పిటీసీలు,ఎంపీపీలు,ఎంపీటీసీలు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, ఉప అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

**సుపరిపానలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి ఎరిక్షన్ బాబు**





**పుల్లలచెరువు** పుల్లలచెరువు మండలం, పిడికిటివాని పల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు . పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు... కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజే పురం గ్రామంలో పశుగ్రాస వారోత్సవాలు

**మాడుగుల జులై 9 నవభూమి** : మండలం లోని కేజే పురం గ్రామం లో మంగళవారం కె.వల్లాపురం గ్రామ పశువైద్య అధికారి డా.శివ కుమార్ ఆధ్వర్యం లో పశు వారోత్సవాలు నిర్వహించి , పశు గ్రాసాల సాగు ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమానికి మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్.చిట్టి నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్యశాలల ద్వారా గడ్డి విత్తనాలు సబ్సిడీ పై అమ్మకానికి ఉన్నట్లు ఆయన అన్నారు.కావున రైతులు తమ దగ్గర లో ఉన్న స్థానిక పశు వైద్య శాల కు వెళ్లి సబ్సిడీ పై తీసుకోవాలని , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో పశు వైద్య అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# జన హృదయ నేత..డాక్టర్ వైఎస్ఆర్

- వైఎస్ చలవతోనే రాయలసీమకు కృష్ణా జలాలు
- వైఎస్ఆర్ స్ఫూర్తితోనే వైఎస్ జగన్ ఐదేళ్ల పాలన
- అనంతలో మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళి
- సేవా కార్యక్రమాలు చేపట్టిన వైసీపీ శ్రేణులు

**అనంతపురం, జూలై 08 నవభూమి బ్యూరో** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జన హృదయ నేత అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. వైఎస్ఆర్ భౌతికంగా లేకపోయినా అందరి హృదయాల్లో బతికే ఉన్నారని తెలిపారు. మంగళవారం అనంతపురంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. 130 మంది రక్తదానం చేశారు. అనంతరం వైసీపీ ఇంటెలెక్చువల్ వింగ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి కట్టుబడి తానీషా, రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరయ్య, జిల్లా అధ్యక్షుడు రమేష్, నగర అధ్యక్షుడు జయప్రకాష్‌రెడ్డి, దాసిరెడ్డి ఆధ్వర్యంలో డెయిరీ ఆవిష్కరించారు. కమలానగర్‌లో ఉన్న 'నిరాశ్రయ' వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు.వైఎస్ర్ విగ్రహానికి నివాళి వైఎస్ఆర్ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి వైసీపీ శ్రేణులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. అనంతరం ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వజనాస్పత్రిలో 108 వాహన సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఆ తర్వాత వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీ సమీపంలోని నేషనల్ పార్క్ వద్ద ఉన్న రాకేష్ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఆశ్రమంలో వృద్ధులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం లక్ష్మీనగర్‌లో ఉన్న రెయిన్‌బో అనాథాశ్రమంలో బీసీ సెల్ అనంతపురం నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మన్న ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.వైఎస్ స్ఫూర్తితో వైఎస్ జగన్ పాలన వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితోనే వైఎస్ జగన్ ఐదేళ్ల పాలన సాగిందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదరికాన్ని పొగొట్టడానికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలో కరువును పారదోలడానికి జలయజ్ఞం ద్వారా 86 ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు. ఈ రోజు రాయలసీమకు కృష్ణా జలాలు వస్తున్నాయంటే అది వైఎస్ రాజశేఖరరెడ్డి చలవతోనేనని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకొచ్చి పనులు ప్రారంభించిన ఘనత కూడా వైఎస్ఆర్‌దేనని తెలిపారు. పేదలకు విద్యను చేరువ చేయడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారని గుర్తు చేశారు. దీని వల్ల వేలాది మంది ఉన్నత విద్యను అభ్యసించారన్నారు. అదేవిధంగా పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందించారని తెలిపారు. 108.. 104 వాహనాలను తెచ్చిన ఘనత కూడా వైఎస్ఆర్‌దేనని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించారన్నారు. వడ్డీ వ్యాపారస్తులు పీల్చిపిప్పి చేస్తుంటే మహిళా










సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందించిన ఘనత వైఎస్‌దని తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి వారి సొంతింటి కలను సాకారం చేశారన్నారు. పరిపాలకుడు అంటే ఎలా ఉండాలో తెలియజేసిన నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని కీర్తించారు. తండ్రి ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన తనయుడిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రెండు అడుగులు ముందుకు వేసి సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. వైఎస్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తామని స్పష్టం చేశారు.

# కృష్ణమ్మకు జలహారతి ..రైతులకు ఫల హారతి

- శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను ఎత్తిన చంద్రబాబు

**ఆదోని,జూలై8(నవభూమి ప్రతినిధి):** శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేశారు. ముందుగా ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. కాగా చంద్రబాబునాయుడు సంప్రదాయ పట్టు వస్త్రాలతో శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనం అనంతరం నీలం సంజీవరెడ్డి శ్రీశైలం ప్రాజెక్టు వద్దకు మధ్యాహ్నం 2.10 గంటలకు చేరుకున్నారు. స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టుపై నడుచుకుంటూ వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో ఆలయ పండితులు ఆహ్వానించారు. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ ఏర్పాటు చేసిన ఛాయచిత్ర ప్రదర్శనను రాయలసీమ ప్రాజెక్టుల స్కీమ్యాటిక్ రేఖా చిత్రం మ్యాపును సీఎం తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన పిమ్మట కృష్ణమ్మకు జలహారతులు ఇచ్చి, రైతుల హర్షధ్వానాల మధ్య కృష్ణమ్మకు పట్టు వస్త్రాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్పించారు. శ్రీశైలం ప్రాజుక్టులోని 6,7,8,11 నంబర్ల రేడియల్ గేట్లను తెరచి నీటిని నాగార్జునసాగర్‌వైపు దిగువకు వదిలారు.పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తున్న కృష్ణమ్మను చూసి ముఖ్యమంత్రి పులకరించిపోయారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్.ఎం.డీ.ఫారూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి





శబరి, ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జలవనరుల శాఖ సీఈ ఎస్.కబీర్‌భాష, ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, జిల్లా అధికారులు, పాల్గన్నారు.

# మేదినరావుపాలెంలో సుపరిపాలపై తొలి అడుగు

**దెందులూరు జూలై 8 నవభూమి:** అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో పనిచేస్తానని కుల మత వర్గ పార్టీలకతీతంగా అన్ని సంక్షేమ పథకాలను అందరికీ అందించడమే టిడిపి కూటమీ ప్రభుత్వ లక్ష్యమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం మేదినరావుపాలెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గారపాటి రంగయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బాదంపూడి రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమ్మన మురళి, భీష్మ శిరిశోల్ల రంగారావు, కొమ్మన ప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఇంటింటికి సుపరిపాలనపై తొలి అడుగు అనే కార్యక్రమాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 20 మంది కి పింఛన్లు కావాలని కోరడంతో వారికి మంజూరు చేస్తారని చింతమనేని తెలిపారు. దాంతో పాటు కొవ్వలి వారి గూడెం గ్రామానికి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తారని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేదినరావుపాలెం గ్రామ సర్పంచ్ మానుబోలు వెంకట దుర్గ కుమారి రాజు మేదినరావుపాలెం గ్రామం వచ్చినందుకు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు మర్యాదపూర్వకంగా బొకేలు అందజేసి స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచార ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మోతు కుమారి నాని బాబు, మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్, క్లస్టర్ ఇన్చార్జులు బొద్దేటి మోహన్ బాబు గారపాటి కొండయ్య చౌదరి యలమర్తి శ్రీనివాసరావు ,ముమ్మడి మోహనరావు,మండల పార్టీ కార్యదర్శి నాగన్నబోయిన సత్యనారాయణ.





సహకార సంఘం బ్యాంక్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబు, పర్వతనేని రామకృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శ్రీరామవరంలో సుపరిపాలనపై తొలి అడుగు





**దెందులూరు జూలై 8 నవభూమి** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తే తీరతామని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామంలో దెందులూరు మాజీ వైస్ ఎంపీపీ, తెలుగు యువత దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మోతుకూరి లక్ష్మయ్య లతో కలిసి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంటింటికి కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను కార్యక్రమాలను వివరిస్తూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాజీ వైస్ ఎంపీపీ మోతుకూరు నాని బాబులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొద్దేటి మోహన్ బాబు, నాగన్న బోయిన సత్యనారాయణ, గారపాటి కొండయ్య చౌదరి, ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, యలమర్తి శీను బాబు, పర్వతనేని రామకృష్ణ డాక్టర్ పసుమర్తి మధుబాబు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు






**రావులపాలెం, జూలై 8 (నవభూమి):** బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం కొత్తపేట నియోజకవర్గంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా రావులపాలెం కాపుల కళ్యాణ మండపంలో జరిగిన "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటరీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు సిరివరపు శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులను సన్మానించి, వైఎస్ఆర్ జయంతి కేక్ కట్ చేయించారు. రైతులకు, వృద్ధులకు దుస్సాలు, పండ్లు పంపిణీ చేశారు. చిర్ల జగ్గిరెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ ప్రజలకు "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమ వివరాలను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం, 19.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయిలతో సుమారు 1050 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని విమర్శించారు. ప్రభుత్వం హామీలను నిర్వీర్యం చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.కార్యక్రమంలో "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" లోగో, క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వైఎస్సార్‌సీపీ గ్రూపులో చేరి నిర్ణయాలను తెలియజేయవచ్చని పిలుపునిచ్చారు. జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ, కోనసీమలో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడితే రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కష్టపడి పనిచేయాలని చిర్ల జగ్గిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు స్కూల్ పరిధిలో అమ్మిన షాపు యజమానిపై కఠిన చర్యలు: ఎస్సై రాజేష్



**ఉప్పలగుప్తం (నవభూమి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం గొల్లవిల్లి ఉప్పలగుప్తం మండల పరిధిలో విద్యాసంస్థలకు దగ్గరలో గల షాలలో మత్తుపదార్థాలు, సిగరెట్, గుట్కా అమ్మకాలపై పోలీసుల తనిఖీలు.ఉఉప్పలగుప్తం ఎస్.ఐ రాజేష్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది సహాయంతో స్కూల్స్ మరియు కాలేజెస్ కు 100మీటర్ల దూరం లో గల బడ్డి షాపులు తనిఖీలు నిర్వహించారు.పలు షాపుల్లో సిగరెట్టు అమ్మకాలను గుర్తించి , స్వాధీన పరుచుకుని షాపు యజమానులకు ఫైన్ విధించారు.



# అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు: ఎస్పీ



**శ్రీకాకుళం (నవభూమిన్యూస్):** ప్రజల నుంచి అందే అర్జీలను సత్వరమే పరిష్క రించి.. బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కా ర్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక కార్య క్రమంలో ఎస్పీ 72 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరిం చి.. వారితో ముఖాముఖి మాట్లాడారు. ఫిర్యా దుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వృద్ధులు, దివ్యాంగులు, అర్జీదారులతో మా ట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదు దారుల అర్జీలు, వారి వివరాలను జూమ్ కాన్ఫరెన్స్‌లో తక్షణమే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేశారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చే యాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులకు అ త్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ని ర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కా రం చూపాలని సూచించారు. అర్జీలకు సంబం ధించి తీసుకున్న చర్యలను నిర్ణీత సమయం లో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూ పంలో పంపించాలని ఎస్పీ ఆదేశించారు. సో మవారం అందిన అర్జీలలో కుటుంబ సమస్య లు, భార్యాభర్తల గొడవలు, మోసపూరితమైన, ఆస్తి తగాదాలు తదితర అంశాలపై ఉన్నాయి. కానిస్టేబుల్ వేధిస్తున్నారు పోలాకి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ కాని స్టేబుల్ తనను వేధింపులకు గురి చేస్తున్నా రంటూ అదే మండలం జగన్నాథపురం గ్రా మానికి చెందిన మిరియాపల్లి కృష్ణ సోమవా రం గ్రీవెన్స్‌లో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డికి ఫి ర్యాదు చేశారు. జగన్నాథపురంలో తన ఇంటి పక్కన ఉన్న స్థలం తోపాను కానిస్టేబుల్ కబ్జా చేశారని ఆరోపించారు. దానిని అడ్డుకునేం దుకు ప్రయత్నించినందుకు కొద్ది రోజులుగా తనను వేధిస్తున్నారని తెలిపారు. నరసన్న పేట సీఐ, పోలాకి ఎస్ఐకి ఫిర్యాదు చేసినా కానిస్టేబుల్‌పై చర్యలు చేపట్టడం లేదని తెలిపారు.

## పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి షేక్ మహమ్మద్ ఖాసిం





**పుల్లలచెరువు-నవభూమి:** పుల్లలచెరువు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఐటివరం ఎస్సీ మరియు సిద్దన పాలెం పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా పదో తేదీన జరుగు మెగా పిటిఎం ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది పాఠశాలలోని విద్యార్థులందరూ యూనిఫామ్ ధరించి రావడం సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల తనిఖీల భాగంగా ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయుల పనితీరును అభినందించడం జరిగింది . మెగా పిటిఎం ఏర్పాట్లు విషయం లో సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా మెగా పిటిఎం ప్రోగ్రామును విజయవంతం చేయాలని కోరారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

◆ పీ4 సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు, జూలై 08 (నవభూమిన్యూస్):** పీ4,విధానంతో రాబోయే ఐదు సంవత్సరాలలో పేదరికాన్ని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తు 2047 నాటికి రాష్ట్రాన్ని సున్నా పేదరికం' సాధించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ పి-4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్, పార్టనర్షిప్) భాగంగా సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ 2047 నాటికి సున్నా పేదరికం సాధించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేదరికం లేని రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పి-4 అమలు, ప్రధాన సమస్యల పరిష్కారం, అనేక అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించామని వెల్లడించారు. అందులో భాగంగా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడంతో పాటు జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో వున్న నియోజకవర్గంలో 5740 మంది మార్గదర్శి - బంగారు కుటుంబాలను గుర్తిచమన్నారు. ఆ కుటుంబాలను ఉపాధి కల్పించి అన్ని విధాలుగా ఆదుకుని నియోజకవర్గంలో 100% అర్హులందరికీ గృహాలు తప్పనిసరిగా ఉండే విధంగా అందుకనుగుణంగా చర్యలు చేపట్టామన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వం రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగాముందుకెళు న్నామని తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి,ఎంపీడీవో బంగారమ్మ, వై పుల్లయ్య, తహశీల్దార్ శేషపాణి, హౌసింగ్ ఏఈ ప్రసాద్, విద్య మండల అధికారి ఆంజనేయులు, డిఆర్డిఏ ఏసి రాఘవేంద్ర, ఏపీఎం జయశ్రీ,ఇతర అధికారులు హాజరయ్యారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

**విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేసిన మాజీ ఎంపీ బుట్టా రేణుక**

**మహానేత వైయస్సార్‌కు ఘన నివాళులు అర్పించిన వైసీపీ నేతలు**







**ఎమ్మిగనూరు, జులై 08 (నవభూమి న్యూస్):** దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలుమాజీ పార్లమెంటు సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం,పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ప్రభుత్వ వైద్యశాలలో 100 మంది రోగులకు పాలు,బ్రెడ్ ,పండ్లు,పంపిణీ కార్యక్రమం, వైయస్సార్ సర్కిల్లో దివ్యాంగులు మానసిక పాఠశాలలో మరియు శివన్న నగర్ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో దాదాపు 200 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం, బీసీ హాస్టల్ పేద విద్యార్థులకు 200 మందికి బెడ్ సీట్స్ పంపిణీ చేశారు. మాజీ పార్లమెంటు సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక, పార్టీ నాయకుల బుట్టా శివనీలకంఠ, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయినాడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రత్నుల, నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి,బుట్ట నీలకంఠ, కౌన్సిలర్ కామర్తి నాగేశప్ప,ముగతి విరుపాక్షి రెడ్డి, కనకవీడు లక్ష్మీనారాయణ రెడ్డి, కదిరికోట సునీల్, పాల శ్రీనివాసులు, సోషల్ మీడియా చాందు, షరీఫ్, నియోజకవర్గ, మండలాల,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పాల్గొన్నారు.

## ఘనంగా రామాయపల్లె నుండి పిర్లకు సానికెలు,తీసుకెళ్లిన గ్రామ ప్రజలు

**కాశినాయన జులై 08 (నవభూమి)** రామాయపల్లె గ్రామంలో గత 40 సంవత్సరాల నుండి పిడుగు వారి పూర్వీకుల ఆచారం ప్రకారం గ్రామ ప్రజల సహకారంతో పీర్ల పండుగ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని ఉద్ది కట్ట వీధిలో వెలసిన మౌలాలి , పెద్ద పేరయ్య స్వాములవారికి " సాని కెలు " గంధము, రెండు ట్రాక్టర్లతో ఎద్దుల బండి మొద్దులు, తో ప్రతి ఇంటి నుండి సాగ్యం ,తీసుకొని మంగళ వాయిద్యాలతో డప్పుల కర్ర సాములు, పిల్లల కోలాటం, డీజే బాక్సులతో వైభవంగా నిర్వహిస్తున్నారు. అలాగే పిల్లలకు ఆరోగ్యం బాగుండాలని, పెద్దలకు, పంటలు బాగా పండాలని, కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరిస్థితి బాగుండాల ని , ప్రతి సంవత్సరం ఈ విధంగా రామాయపల్లి గ్రామంలోని ప్రజలు స్వామివారికి గంధం తీసుకురావడం ఆనవాతిగా జరుగుతుంది. అనంతరం నేడు ఉదయం గ్రామంలో చిన్న పెద్దలకు అందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని , అందువలన ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రామయ్య పల్లె గ్రామంలోని పిడుగు మస్తాన్, బొగ్గరపు రమణయ్య, పిడుగు పేరయ్య, పిడుగు నారాయణ, గుర్రాల చిన్న నారాయణ, పిడుగు గాంధీ, బొగ్గవరపు మస్తాన్, పిడుగు సిద్దయ్య, పిడుగు పెద్ద పేరయ్య, పిడుగు శ్రీధర్, పిడుగు రజిని, పిడుగుశ్రీకాంత్, అకిదాసరి కిషోర్, బాలు, అల్లూరి అంకయ్య, మధుసూదన్ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## త్వరలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ





**అనంతపురం జూలై 08 నవభూమి:** గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అతి త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుదల రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు శుభవార్త తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ మండలం మసక వంక పల్లిలో మంగళవారం నిర్వహించిన ఇంటింటికి కూటమి పాలన అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పాలన రాష్ట్రంలో కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రాన్ని దశ దిశ మార్చే అమరావతి రాజధాని పోలవరం నిర్మాణ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇవి పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయి దేశానికే ఒక రోల్ మోడల్ గా ఏపీ తయారవుతుందన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో అతి ప్రధానమైన 193 చెరువులకు మరియు రెండు రిజర్వాయర్లకు కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన కర్తవ్యం అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మా అజెండా ప్రజల సమస్యల పరిష్కారమే మా ధ్యేయమన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రానికి ఎనలేని నష్టం జరిగిందని దాన్ని పూడ్చుకుంటూ అభివృద్ధి దిశగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నాడని కొనియాడారు. ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి తీరుద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులు వితంతువులు పెన్షన్ ఐదేళ్లగా రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు . అలాగే తన భర్త వారం రోజుల నుంచి కనిపించలేదని మూలప్ప గారి పల్లి కి చెందిన రాజమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. అక్కడే ఉన్న పోలీసులు పిలిపించి తక్షణం రాజమ్మ భర్త దేవరకొండ రమణ ఆచూకీ తెలపాలని ఎమ్మెల్యే పోలీసులకు ఆదేశించారు. అనంతరం ఇంటింటికి ఎమ్మెల్యే పర్యటించి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను కరపత్రం ద్వారా వివరించారు.

## ఘనంగా జననేత జయంతి

**పుల్లలచెరువు-నవభూమి:** పుల్లలచెరువు మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సచివాలయ కన్వీనర్ దామకాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేశారు రోగులకు పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమమునకు కార్యకర్తల అభిమానులకు అధిక సంఖ్యలో హాజరయ్యారు




### ఏడాది కాలంలోనే

# 118కోట్లతో నగరంలో అభివృద్ధి చేశాం

◆ ఇంకా నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం

◆ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

◆ 27వ డివిజన్‌లో పార్టీ పరిశీలకులతో కలిసి ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే

◆ ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే ఒక బ్రాండ్ అన్న దగ్గుపాటి





**అనంతపురం జూలై 08 నవభూమి:** తొలి ఏడాదిలోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 118 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని 27వ డివిజన్ పరిధిలో అశోక్ నగర్ నందు ఆయన ఇవాళ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం పరిశీలకుడు లక్ష్మీనారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఆకస్మికంగా ఆయన నేరుగా స్థానిక నాయకులు నిర్వహిస్తున్న ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వారితో కలిసి ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కాలనీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కూడా తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి స్పందన కనిపించింది. సంక్షేమ పథకాలపై కూడా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ అని ఆయనపై నమ్మకంతోనే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన తర్వాత 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని.. 8.5లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. గత ఐదేళ్లలో రాజధాని ఏది అంటే చెప్పుకునే పరిస్థితి కూడా లేకుండా చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాత అమరావతి వేగం పుంజుకుందని 2029కల్లా రాజధాని పూర్తి చేస్తారన్నారు. అలాగే పోలవరం పనులు కూడా 2027 కు పూర్తిచేసే విధంగా ముందుకు సాగుతున్నారన్నారు. అనంతపురం జిల్లాలో గతంలో కియా పరిశ్రమ రావడం వల్ల.. దాని అనుబంధంగా పెద్ద ఎత్తున ఆటోమొబైల్ పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇప్పుడు సోలార్, ఇతర రంగాల్లో కూడా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని దగ్గుపాటి అన్నారు. ఒక అనంతపురం జిల్లాకే పదివేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు గతంలో 1800 క్యూసెక్కులు ఉండగా 3500 క్యూసెక్కులకు పెంచుతున్నారని.. జిల్లాలో సాగు, తాగునీటి సమస్య తీర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు కేటాయించారని దగ్గుపాటి అన్నారు. నగరంలో 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం కూడా 90 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలిస్తామని.. అలాగే ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. 10 నుంచి 15ఏళ్లుగా ఉన్న రోడ్ల సమస్యకు కూడా పరిష్కారం చూపించమన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత అభివృద్ధి జరిగితే వచ్చే నాలుగేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ ఇంచార్జ్ సరిపూటి శ్రీకాంత్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టిఎన్టియూసీ నగర అధ్యక్షుడు పూల భాష, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మున్వర్, టిడిపి నాయకులు నారాయణస్వామి, మణికంఠ బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొలి అడుగు కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం జూలై 08 నవభూమి:** ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , వెంకట శివుడు యాదవ్, అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి గుంతకల్ ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూర్ ఈశ్వర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి డి పి స్థానిక నాయకులు, బద్రి వలి, కృష్ణయ్య,రవితేజ రవి ఎంకే చౌదరి గ సీనా, స్టీఫెన్, కోట పవన్ కుమార్, రామకృష్ణ, హెచ్ఎం రసూల్, డాక్టర్ హిమబిందు ( డాక్టర్ సెల్),సి నాగరాజు, నిజాముద్దీన్ మొదలైన వారు పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ గుత్తి పోర్ట్ నందు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రాంతం అని, తాను ఈమధ్య పార్లమెంటులో గుత్తి కోట డెవలప్ కోసం ప్రస్తావించానని, గుత్తి చరిత్ర ఎంతో గొప్పదని, గుత్తి కోట డెవలప్ కోసమా ఏపీ టూరిజం శాఖ మంత్రిని, అధికారులను 80 కోట్ల కేటాయించాలని, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని తాను కృషి చేస్తున్నానని తెలియజేశారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటిని తీర్చడానికి తన కృషి చేస్తున్నాను అని, ప్రభుత్వం చేపట్టినటువంటి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో ప్రజల తో మమేకమై అనేక అంశాలను చర్చించి, ప్రజలకు కావలసినటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను మరింత అభివృద్ధి చేయవచ్చని ఎంపీ తెలియజేశారు. గుత్తి కోటలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల ప్రజల సంక్షేమ ఫలితాలు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకొని మరిన్ని సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించవచ్చని సమస్యల వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అనంతరం గుత్తి కోట అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఈ మధ్యనే అనంతపురం ఎంపీ పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించినందువలన గుత్తి కోట పరిరక్షణ కమిటీ సభ్యులు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ని, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు , స్థానిక శాసనసభ్యులు తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మా రెడ్డి,విజయ భాస్కర్ నారాయణ రెడ్డి సిబ్బంది,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నవభూమి

www.navabhoomi.in

8 | విజయవాడ | బుధవారం | 09 ၊ జులై,2025




# ఏపీఎస్ఆర్టీసీ బాపట్ల డిపో సమస్యలపై ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణతో భేటీ అయినా జిట్టా

**బాపట్ల – నవభూమి :** బాపట్ల డిపోలో ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై మంగళవారం విజయవాడలోని బస్సు భవన్ లో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ను ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసిన బాపట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు. ఈసందర్భంగా వివిధ సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది.దీనిపై చైర్మన్ కొనకళ్ళ నారాయణ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని అలానే బాపట్ల డిపో కు కొత్త బస్సు లు కేటాయించడానికి, దూర ప్రాంతాలకు కొత్త బస్సులు తదితరాంశాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణకు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు చైర్మన్ ను కలిసిన వారిలో రమణ స్టూడియో బాపట్ల వెంకట రమణారావు, కోళ్ళపూడి సాయి తదితరులు పాల్గొన్నారు.

## సన్వారిపల్లిలో వైయస్సార్ 76వ జయంతి వేడుకలు



**మర్రిపాడు (నవభూమి)** మకుటం లేని మహారాజు దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి సందర్భంగా ఖాదర్పూర్ పంచాయతీ సన్నువారి పల్లి గ్రామంలో ఖాదర్పూర్ సర్పంచ్ అన్నవరపు కృష్ణారెడ్డి, సన్ను వారిపల్లి వైఎస్ఆర్ సీనియర్ నాయకుడు శ్రీనివాసులు రెడ్డి, పద్మా రెడ్డి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## న్యూఢిల్లీకి వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, జులై 08 నవభూమి** అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయ డిఎంఎఫ్ వర్క్‌షాప్‌నకు అనంతపురం జిల్లా కలెక్టర్ హాజరు కానున్నారు. జూలై 9, 2025 న న్యూ ఢిల్లీ నందు జరిగే జాతీయ డిఎంఎఫ్ (%ఐవీఖీ%) వర్క్‌షాప్‌కు హాజరు కావడానికి రాష్ట్ర పరిశ్రమలు %డ% వాణిజ్యం (గనులు) శాఖ ప్రభుత్వ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ డి.కె., అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ లకు ప్రభుత్వం నుంచి అనుమతి ఇవ్వబడింది. ఈ మేరకు జాతీయ డిఎంఎఫ్ వర్క్‌షాప్‌నకు హాజరయ్యేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

## చీడికాడలో ప్రభుత్వ పాఠశాలలకు మొక్కల పంపిణీ



**మాడుగుల జులై 9 నవభూమి :** మండలంలోని జైతవరం నర్సరీ వద్ద మంగళవారం ప్రభుత్వ పాఠశాల లకు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ బివి రమణ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం ఐదు వేల మొక్కలను పాఠశాలలకు అందిస్తున్నామని చెప్పారు. ఎవరికి ఎన్ని మొక్కలు కావాలన్న రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు మొక్కలను తీసుకువెళ్లాలని చెప్పారు.పాఠశాలలో మొక్కలు నాటితే పర్యావరణం మెరుగవు తుందని తెలిపారు.కావున ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు.

## సూర్యలంక తీరంలో కొట్టుకుపోతున్న యువకుడిని కాపాడిన పోలీసులు,ఈతగాళ్లు



**బాపట్ల – నవభూమి :** బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ లో, చిలక భాస్కర్,మునిస్వామినగర్, నాగరాలు గుంటూరు చెందిన చిలక భాస్కర్ మంగళవారం తన స్నేహితులతో కలిసి సూర్యలంక బీచ్ వచ్చాడు. ఈదుతున్న సమయంలో, భారీ తరంగాలు అతన్ని లోతైన సముద్ర జలాల్లోకి తిప్పికొనిపోయాయి. అతను అరవడం చూసిన వెంటనే, సూర్యలంక కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు ఏఎస్ఐ అద్దంకి చక్రవర్తి, హెడ్ కానిస్టేబుల్ , హరికృష్ణ, కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ శ్రీనివాసరావు , బాపట్ల రూరల్ పోలీసులు నిపుణులైన ఈతగాళ్లు వెంటనే స్పందించి అతన్ని రక్షించి తీరం వద్దకు తీసుకువచ్చారు. ఆపై అతనికి ప్రాథమిక చికిత్స అందించి, బాపట్ల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి అతని ఆరోగ్యం సురక్షితంగా ఉన్నదని మెరైన్ సి ఐ లక్ష్మారెడ్డి తెలియచేసినారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**మాడుగుల జులై 9 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఎంపీపీ వెంకట రాజారాం ఆధ్వర్యం లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ వెంకట రాజారాం మాట్లాడుతూ రైతన్నల కళ్ళలో నీరు, ప్రజల మనసుల్లో ప్రేమ , రాజకీయాల్లో ప్రగతికి మార్గదర్శకుడుగా కనిపించే వ్యక్తి డాక్టర్.వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.వైఎస్ఆర్ అంటే ఒక రాజకీయ నాయకుడు కాదని , ఒక ఉద్యమం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామ ధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలపై
# అవగాహన కలిగి ఉండాలి

◆ మై భారత్ ఆధ్వర్యంలో యువతకు ప్రభుత్వ పథకాలపై శిక్షణ కార్యక్రమం






**అనంతపురం జూలై 08 నవభూమి** యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మైభారత్ భారత్ అనంతపురం ఆధ్వర్యంలో మై భారత్ కార్యాలయం నందు యువతకు ప్రభుత్వ పథకాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దూరదర్శన్ రిటైర్డ్ డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం ఇంచార్జి గోవర్ధన్ శ్రీనివాసులు, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, రూడ్సెట్ శిక్షకురాలు ఉషా రాణి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే. జయ మారుతి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఫాతిమా , రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా అతిథులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ కార్యమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి అని పేర్కొన్నారు.అలాగే యువతకు అనేక అవకాశాలు ఉనాయి ఉన్నాయని వాటిని తెలుసుకొని ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొనారు.అలాగే యువత నైపుణ్యాలను నేర్చుకోవాలి అని పేర్కొన్నారు. నైపుణ్యాలను నేర్చుకుంటే అనేక రంగాలలో అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని యువత తెలుసుకొని వాటికి తగ్గ నైపుణ్యాలను కలిగి ఉండాలి అని పేర్కొన్నారు.యువత కు వివిధ రకాల నైపుణ్య కేంద్రాల వారు వచ్చి యువత కు ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు.అలాగే మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్ గారు ప్రధానమంత్రి ఉజ్వల యోజన , డిజిటల్ ఇండియా, మై భారత్, స్వచ్ఛభారత్ వంటి అంశాలపై యువతకు అవగాహన కల్పించారు.తదుపరి మానసిక వైద్య నిపుణులు డా. గరుగు బాలాజీ పాల్గొని ఆయుష్మాన్ భారత్, మరియు నషాముక్త భారత్ మీద అవగాహన కల్పించారు. తదుపరి ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నాబార్డ్ డి.డి.ఏం అనురాధ వసుంధర పాల్గొని యువతకు ఉన్న అవకాశాలపై జీవితంలో అనుసరించవలసిన విషయాలపై వివరంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ శిక్షణ లో పాల్గొన్న యువతీ యువకులకు కేంద్ర ప్రభుత్వం చే జారీచేసిన ప్రశంసా పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు వంశీ కృష్ణా , అంబరీష్, కార్తీక్ , ప్రవీణ్ మరియు ఆఫీస్ సిబ్బంది సాయినాథ్, రూబీ మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో గ్రామ గ్రామాన
# వెల్లువెత్తుతున్న ప్రజాభిమానం

**దెందులూరు జులై 8 నవభూమి** "కూటమి ఏడాది పాలనపై ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారని, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన వెల్లువెత్తుతున్న ప్రజాభిమానం అందుకు నిదర్శనం" అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలం మేదినరావు పాలెం, జోగన్నపాలెం, శ్రీరామవరం, గాలయగూడెం గ్రామాల్లో మంగళవారం చేపట్టిన కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలన ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను స్వయంగా అందజేశారు ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామాల్లో ఉన్న రోడ్లు డ్రైయిన్లు స్థితిగతులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా పరిశీలించారు. అద్వాన స్థితిలో ఉన్న మురుగునీటి డ్రయిన్ లను రోడ్ల సమస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాలం నుంచి ఆయన కుటుంబాన్ని ఎంతో అభిమానిస్తూ అప్పుడు కాంగ్రెస్ తోపాటు ఇప్పటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన శ్రీరామవరం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ " ప్రజల ఆకాంక్షల మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమలకు సమ ప్రాధాన్యత ఇస్తూ అందిస్తున్న సుపరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా గ్రామ గ్రామాన ప్రజలు కూటమీ ప్రభుత్వాము పట్ల తమకున్న ఆదరణను అభిమానాన్ని చాటుతున్నారని తెలిపారు. వైసీపీది కూటమి ప్రభుత్వంపై కక్ష కాదు అని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందుతున్న సంక్షేమం చూసి ఈర్ష్య ద్వేషం అని, రాజకీయంగా ఇక ఎన్నటికీ వైసీపీకి ప్రజలు అధికారం ఇవ్వరనే అక్కసుతోనే అసత్య ప్రచారాలు, దాడులు చేస్తూ, రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారు అని అన్నారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ శ్రేణులు చేస్తున్న అసత్య ప్రచారాలను కూటమి నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, ఆనాడు వైసిపి నాయకులు చేసిన అవినీతి అక్రమ పాలనను ఇంకా ప్రజలందరూ మర్చిపోలేదని, రాబోయే గ్రామ స్థాయి ఎన్నికల్లో సైతం వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. గాలాయిగూడెంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు జనసేన నాయకులు గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వెన్నమనేని రాజా, టిడిపి టెస్టింగ్ చార్జ్ ఏనుగు రామకృష్ణ, పూజారి రాజశేఖర్, దోరేపల్లి రమేష్, పూజారి ఠాగూర్, పూజారి సీతారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానందరాజు, టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక కొండా వెంకటేశ్వరరావు, వీరంకి రామకృష్ణ, భాజాపా నాయకులు మండూరి బుజ్జి గోపాల్, టిడిపి జనసేన భాజాపా కూటమి నాయకులు సభ్యులతో కలిసి సుపరిపాలన పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చింతమనేని ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంవత్సరకాలంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత అధ్యక్షుడు మోదుకూరి నాని బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు







## పారిశుద్ధ్యం, పర్యావరణ కార్యదర్శులతో సమీక్ష సమావేశం





**బాపట్ల – నవభూమి :** పురపాలక సంఘ కమిషనర్ కార్యాలయలో వార్డు లో పారిశుధ్యం , పర్యావరణ కార్యదర్శులతో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి పట్టణ పారిశుద్ధ్యం విషయమై సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆంధ్రప్రదేశ్ , కలెక్టర్ , ఆదేశాల మేరకు పట్టణం లో గృహాల నుండి ప్రతిరోజు సేకరించే చెత్తను తడి చెత్త, పొడి చెత్త , హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తరువాత మాత్రమే వారి నుండి తీసుకోవాలని ఆ విధంగా పారిశుద్ధ్య కార్మికులకు సూచనలను ఇవ్వాలని వారికి తెలియజేశారు. వేరు చేయకుండా గృహ యజమానుల వద్ద నుండి సేకరించవద్దని అన్నారు. ఇందు విషయమై నిరంతర పర్యవేక్షణ నిమిత్తమై పురపాలక సంఘ విభాగ అధిపతులను కూడా నోడల్ అధికారులుగా నియమిస్తున్నామని, వారు నిరంతరం వార్డుల లో పారిశుద్ధ్య , పర్యావరణ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని పై తెలిపిన విధంగా మూడు దశలలో చెత్తను వేరు చేసే విషయమై ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛ భాపట్లగా తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశము లో మునిసిపల్ ఇంజనీర్ . ఎస్. ఎస్. ఆర్.కృష్ణారెడ్డి , రెవిన్యూ అధికారి .అబ్దుల్ జబ్బార్ ,శానిటరీ ఇన్స్పెక్టర్లు .సయ్యద్ నజీర్ , సి.హెచ్. కరుణా ,సచివాలయ సిబ్బంది , శానిటరీ మేస్త్రీలు పాల్గొన్నారు.

## జూలై 11న కొత్త చెరువులో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అనంతపురం జూలై 08 నవభూమి బ్యూరో:** పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జులై 11న ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా విచ్చేస్తున్న సందర్భంగా ఈ పర్యటనను విజయవంతం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ , జిల్లా ఎస్పీ రత్న , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి కొత్తచెరువు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కొత్తచెరువు ప్రభుత్వ బాలురు ,ప్రభుత్వ బాలికల పాఠశాల , జూనియర్ కళాశాల , డిగ్రీ కళాశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జులై 11న నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేసే విధంగా కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే హాజరుకావాలని కోరారు. ఇందుకు నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా కొత్తచెరువు ప్రాంతానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి ఘనంగా స్వాగతం పలకాలనీ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కొత్త చెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశానికి విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే హాజరుకావాలని కోరారు . మన నియోజకవర్గానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నీరాజనాలు పలుకుదామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ బాబు ను కలవాలని ఎంతోమంది కార్యకర్తలు అభిమానులు కోరుతున్నారని , అయితే ప్రభుత్వపరంగా ఇది విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిర్వహించే కార్యక్రమని అందుకు నియోజకవర్గంలోని టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పార్టీ అధినేత చంద్రబాబును , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా కలిసేందుకు మరోసారి ఆహ్వానిస్తామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కార్యకర్తలను ప్రత్యేకంగా కోరారు.

# వైసిపి నేతలు మహిళలను టార్గెట్ చేస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదు

◆ మహిళలను గౌరవించే సంస్కృతిని వైసీపీ నేతలు అలవర్చుకోవాలి ◆ రాష్ట్ర మహిళలంతా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి అండగా నిలుస్తాం

◆ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంతపురం జూలై 08 నవభూమి బ్యూరో** నెల్లూరు జిల్లా కొవ్వూరు టిడిపి మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరి కాదని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ వైసిపి నేతలపై మండిపడ్డారు. మహిళలను లక్ష్యంగా చేస్తూ కొంత మంది వైసిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని ఎమ్మెల్యే హితవు పలికారు. ఈనెల 10 న పుట్టపర్తి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కొత్తచెరువులో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రతి కుటుంబంలో మహిళలు ఉన్నారనే విషయాన్ని వైసిపి ముఖ్య నేతలు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆ దేశం ,ఆ రాష్ట్రం ఆ కుటుంబం సుభిక్షంగా ఉంటుందని మన పూర్వీకులు చెప్పిన అక్షర సత్యాలను వైసీపీ పెద్దలు గ్రహించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హితవు పలికారు. మహిళలంటే వైసిపి నాయకులకు ఎందుకంత చులకనగా కనబడుతున్నారో మాకు అర్థం కావడం లేదన్నారు. వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీ ఒకటే అడుగుతున్నాం. ప్రతి ఇంట్లో ఒక భార్య, అమ్మ ,చెల్లి ,కూతురు ,అడ బిడ్డలు ఉంటారనే విషయాన్ని వైసిపి అధినాయకత్వం గుర్తుపెట్టు కోవాలని సూచిస్తున్నాం. ఏ మహిళల గురించైనా మాట్లాడేటప్పుడు వారిని కుటుంబంలో ఒక మహిళగా గుర్తుపెట్టుకొని మసులుకుంటారనే విషయాన్ని వైసీపీ నాయకులకు ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా హితబోధ చేస్తారని భావిస్తున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ పార్టీ నేతలకు హితవు పలికారు. నెల్లూరు జిల్లా కొవ్వూరు టిడిపి మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గారికి టిడిపి ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర మహిళలందరూ అండగా ఉంటామని ఎమ్మెల్యే సింధూర రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలంటే వైసిపి నేతలకు పడదని అన్నారు. ముఖ్యంగా వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన తల్లి విజయమ్మను ,చెల్లెలు షర్మిలమ్మను, సొంత బాబాయి కూతురైన సునితాను కన్నతల్లిని సొంత ఆడబిడ్డలను అని చూడకుండా ఎంతో హీనాతి హీనంగా మహిళలు అని చూడకుండా స్వంత ఇంటి నుంచి వెళ్లగొట్టిన మహా ప్రబుద్ధుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. జగన్ పాలనలో ఎంతోమంది మహిళలను ప్రజలను అనేక రకాలుగా హింసించారని గుర్తు చేశారు. దీంతో 2024 ఎన్నికల్లో వైసీపీ పార్టీకి, ఆ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి దేవుడు తగిన శాస్తి చేసి కేవలం 11 సీట్లకు పరిమితం చేశాడని తెలిపారు. ఎప్పటికైనా వైసీపీ నాయకులు మహిళలను గౌరవించే సంస్కృతిని అలవాటు చేసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హితవు పలికారు.